# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

సోమవారం | 31 మార్చి 2025 | పేజీలు 8




# నేడు రంజాన్..ఆదివారం కనిపించిన నెలవంక

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ముస్లింసోదరులు సోమవారం (మార్చి31)రంజాన్ జరుపుకోనున్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాలు,భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో నెలవంక కనిపించడంతో ఈద్ ఉల్ ఫితర్‌ను సోమవారం జరుపుకోనున్నట్లు హైదరాబాద్‌లోని మర్కజీ రుయత్-ఎ-హిలాల్ కమిటీ ప్రకటించింది. ఈ పండుగ హిజ్రీ క్యాలెండర్ నెల షవ్వాల్ మొదటి రోజున జరుపుకుంటారు,ఉపవాస నెల అయిన రంజాన్ ముగింపును ఇది సూచిస్తుంది. సోమవారం ఉదయం 10 గంటలకు ఈద్గా మీర్ ఆలం, ఉదయం 9గంటలరే ఈద్గా మొదటి లాన్సర్ ,ఉదయం 9.15గంటలకు ఈద్గా కుతుబ్ షాహీ ,ఉదయం 10గంటలకు ఈద్గా మాదన్నపేట్, ఉదయం 10గంటలకు మక్కా మసీదు, ఉదయం 10గంటలకు షాహి మసీద్, ఉదయం 9.30గంటలకు షాహి మసీద్ ,మస్జిద్ ఉస్మానియా, మలక్‌పేట్ (ఉదయం 9), మస్జిద్-ఎ-అజీజియా, మెహదీపట్నం (ఉదయం 6.45), మస్జిద్ హకీమ్ మీర్ వజీర్ అలీ (ఉదయం 7), సహీఫా మసీదు అజంపురా (ఉదయం 8.30)లో వంటి నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనల నిర్వహించనున్నారు.

## రవీంద్ర భారతిలో తెలంగాణ పంచాంగ శ్రవణం..

# రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంది..!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉగాది పర్వదినం సదర్భంగా శ్రీ విశ్వా వసు నామ ఉగాది వేడుకలు రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం మొదలైనవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచాంగం చదివి వినిపించారు. తెలంగాణ పంచాంగం ఎలా ఉందో చెప్పారు.

- తెలంగాణా రాష్ట్రంలో వర్షాలు బాగా పడతాయి.
- అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంది.
- సోషల్ మీడియా భయపెడుతుంది.
- తెలంగాణలో రిజిస్ట్రేషన్లు పరుగులు పెడతాయి.
- కేంద్రం నుంచి వచ్చే నిధుల కోసం ప్రభుత్వం బాగా కృషి చేస్తుంది.
- విద్య, వైద్యం పై ప్రభుత్వం బాగా ప్రాధాన్యత ఇస్తుంది.
- రెండు రాష్ట్రాల సీఎంలు పోటీపడి పరిపాలన కొనసాగిస్తారు.
- ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పరిపాలన మెరుగుగా కొనసాగిస్తుంది.
- ఆదివారం నాడు చుక్క ముక్క వండుకోవద్దు.. దాని ద్వారా మంచి పరిణామాలు చూస్తాం..

## భట్టి, నేను జోడెద్దుల్లా శ్రమిస్తున్నాం..

# నిరంతరం ఇలాగే పని చేస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రం కోసం తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జోడెద్దుల్లా శ్రమిస్తున్నమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఇలాగే నిరంతం శ్రమిస్తూనే ఉంటాని అన్నారు. మా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తోందన్నారు. ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్?గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని భావిస్తున్నానని.. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఇక, అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతుందని.. రాష్ట్రంలోని యువతకు లక్షలాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. దేశంలోని కొత్త నగరాలకు ఫ్యూచర్ సిటీ నమునాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉగాది పచ్చడిలా షడ్రుచుల కలయిక మాదిరి ఉందని.. బడ్జెట్లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశామని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలని.. ఇందులో భాగంగా అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని.. దేశానికి తెలంగాణ ఆదర్శంగా ఉండేలా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు.

-3 లో

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో..

# పంచాంగ శ్రవణం..

ముఖ్య అతిథిగా మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు..



- యుగానికే ఆది దినంగా పరిగణిస్తూ ఘనంగా ఉగాది పర్వదినం వేడుకలు..
- సూరారం సిఐ భరత్ కుమార్.. జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ హాజరయ్యారు..
- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బ్రాహ్మణ సంఘం ప్రముఖులు పాల్గొన్నారు..
- వేద పండితులు చక్రధారి శ్రీరామ శర్మ పంచాంగ పఠనం గావించారు..

-2లో

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో.. పంచాంగ శ్రవణం..





- యుగానికే ఆది దినంగా పరిగణిస్తూ ఘనంగా ఉగాది పర్వదినం వేడుకలు..
- సూరారం సిఐ భరత్ కుమార్.. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ హాజరయ్యారు..
- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బ్రాహ్మణ సంఘం ప్రముఖులు పాల్గొన్నారు..
- వేద పండితులు చక్రధారి శ్రీరామ శర్మ పంచాంగ పఠనం గావించారు..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మార్చి 30:** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణ పఠనం ఘనంగా నిర్వహించారు.. ముఖ్య అతిథిగా మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.. సుభాష్ నగర్ 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సూరారం సిఐ భరత్ కుమార్, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.. ఉగాది పర్వదినం పురస్కరించుకొని, యుగానికే ఆది దినంగా పరిగణిస్తూ..! ప్రకృతిలో వచ్చే మార్పులకు శుభ సూచకంగా జరుపుకునే ఉగాది పండుగ సందర్భంగా, వేదపండితులు పంచాంగ పఠనం గావించారు.. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్టు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ తెలియజేశారు.. సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో ఆదివారం (ఉగాది పర్వదినం) సాయంత్రం నిర్వహించారు..



## అతిథులకు ఘనంగా సత్కారం..

ఈ సందర్భంగా ఏసిపి దంపతులతో పాటు సిఐలు భరత్ కుమార్, గడ్డం మల్లేష్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డిసబుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, జై శ్రీరామ్ నగర్ కాలని అధ్యక్షుడు చంద్రశేఖర్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణు ముదిరాజ్‌లను, బ్రాహ్మణ సంఘం సభ్యులు శాలువాలతో, వేదాశీర్వచనాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం మహిళా విభాగం ఆలపించిన లలిత సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా, భక్తి గీతాలు అందరిని అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు సర్వేపల్లి రమేష్ కుమార్, సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, సుబ్బలక్ష్మి సంజీవరావు, గీతా శ్రీధరాచార్యులు, రంగారావు, హైమ శివభాస్కర్, రాజీ ఫణింద్ర, మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, సూర్యసుందరి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గోగులపాటి..

సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పంచాంగం, మానవ మనుగడకు ఒక సూచిక లాంటిదని..! అందులోని అంతర్యం గ్రహించి తదనుగుణంగా నడుచుకుంటే అంతా సుఖమయమవుతుందని సూచించారు..వేద పండితులు చక్రధారి శ్రీరామ శర్మ పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా తిథి వార నక్షత్ర యోగ కరణాలనే పంచాంగాలు అంటారని, తిథి సంపదలను, వారం ఆయుష్యును, నక్షత్రం పాప హరణ, యోగం రోగనివారణ. కరణం విజయాన్ని సూచిస్తుందని శ్రీరామ శర్మ సూచించారు. ఈ సంవత్సరం నవనాయకులలో సూర్యుడు రాజైనందున ప్రతిరోజూ సూర్యనమస్కారాలు చేసుకుంటే ఎలాంటి ఆపదలు సంభవించవని అన్నారు..

## ఉగాది పర్వదినంపై ముఖ్య అతిథులు..

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ సుఖ శాంతులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.. సూరారం సిఐ భరత్ కుమార్,జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్‌లు మాట్లాడుతూ గతమెంతో ఘనమనీ, భవిష్యత్ ఇంకా బాగుంటుందని భావిస్తూ విశ్వావసులో ముందుకు సాగాలని పేర్కొన్నారు.. మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనంద దాయకమని, సంఘం స్థాపించిన అనతి కాలంలోనే చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు..





# సిఫారసు లేఖలపై టీటీడీ కీలక నిర్ణయం.. వీఐపీ బ్రేక్ దర్శనాలు తాత్కాలికంగా రద్దు..?





**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలలో టీటీడీ కీలక నిర్ణయాలకు సిద్ధమైంది. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేలా కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది బోర్డు. ఈ సందర్భంగా బ్రేక్ దర్శనాలను కుదించాలని నిర్ణయించారు. అదేవిధంగా సిఫారసు (రెకమెండేషన్) లేఖల విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకోనున్నారు. సిఫార్సు లేఖల ఆమోదం విషయంలోనూ మూడు నెలల పాటు కీలక నిర్ణయాలు అమలు చేయనున్నారు. తిరుమలలో గత కొన్ని రోజుకుగా రద్దీ క్రమేణా పెరుగుతోంది. ఉగాది పండుగతో పాటు వరుస సెలవులు ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులు 31 కంపార్టుమెంట్లలో వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో ఉచిత సర్వదర్శనానికి సుమారు 20 గంటల సమయం పడుతోంది. ఇక %ూాణ% దర్శనానికి సుమారు 6 గంటలు, రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోంది. శనివారం (మార్చి 29) శ్రీవారిని 76 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. 22 వేల 7 వందల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శనివారం నాడు శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.80 కోట్లు వచ్చాయని అధికారులు తెలిపారు.

ప్రతీ ఏటా వేసవి రద్దీ తిరుమలలో ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది ముందస్తు చర్యలు చేపట్టాలని టీటీడీ నిర్ణయించింది. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ వీఐపీ బ్రేక్ దర్శనాలను కుదించేలా నిర్ణయం వెల్లడించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ నుంచి జూన్ 30వ తేదీ వరకు సిఫారసు లేఖలు తగ్గించి సామాన్యులకు ప్రాధాన్యం కల్పించడం కొంతకాలంగా కొనసాగుతోంది. ప్రతిరోజూ వీఐపీ బ్రేక్ దర్శనాలు ఐదు వేలు, శ్రీవాణి 1500, దాతలు, వర్చువల్ ఎస్ఈడీల దర్శనాలు దాదాపు మరో ఐదు వేల వరకు టికెట్లను ఇస్తున్నారు. ఈ సమయంలోనే టీటీడీ మరో కీలక నిర్ణయానికి సిద్దమైంది. ప్రస్తుతం బ్రేక్ దర్శనాల కారణంగా సామాన్య భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో.. ఏప్రిల్ మొదటి వారం నుండి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, స్థానిక అధికారులు, చిన్న చిన్న ప్రభుత్వ సంస్థలకు ఇచ్చే సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. కేవలం స్వయంగా వచ్చే అధికారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారని సమాచారం. ఈ అంశంపైన టీటీడీ ఇప్పటికే ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినట్లు చెబుతున్నారు. ఒకేసారి రద్దు చేయకుండా ముందస్తు సమాచారంతో నిర్ణయం అమలు చేయాలని భావిస్తున్నారు.

# కేంద్రం మిథ్య అన్నారు ఎన్టీఆర్.... ఆ స్ఫూర్తి ఏదీ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రం మిథ్య అని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన 1983 జనవరిలో ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో ఆయన ఆలోచనలు శరవేగంగా పరుగులు తీసేవి. అయితే చాలా విషయాలలో కేంద్రం నుంచి అనేక అవాంతరాలు అడ్డు పుల్లలు వచ్చి పడుతూ ఉండేవి. ఆనాడు కేంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా ఉండేవారు. ఆమె కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు. తమను సవాల్ చేసి ఓడించి అధికారంలోకి వచ్చిన టీడీపీ లాంటి పార్టీల పట్ల నాటి కాంగ్రెస్ పెద్దలకు ఆగ్రహం ఉండేది. దానిని వారు ఆచరణలో చూపేవారు. ఏపీ విషయంలో వివక్ష కూడా ఉండేదన్న మాటలు కూడా నాడు ప్రచారంలో ఉన్నాయి.

దీంతో ఎన్టీఆర్ విసిగిపోయారు. రాష్ట్రాలు ఉంటేనే కదా కేంద్రం అన్నారు ఆయన. అంతే కాదు రాష్ట్రాలే నిజమని ఆయన చెప్పారు. కేంద్రాన్ని మిథ్య అన్నారు. అంటే కేంద్రం అన్న దానికి ఉనికే లేదని ఆయన అభిప్రాయం అన్న మాట. రాష్ట్రాల సమాహారంగా సమాఖ్యగా కేంద్రం ఉండాలి తప్ప పెద్దన్నగా వ్యవహరించడం తగదని ఆయన స్పష్టం చేశారు. అలా కేంద్రం రాష్ట్రాల అధికారాలను కత్తెర వేయడం పట్ల ఆగ్రహించిన ఎన్టీఆర్ భావసారూప్యం కలిగిన పార్టీలతో సీఎంలతో సమావేశాలు నిర్వహించి మరీ కేంద్రాన్ని దారిలోకి తెచ్చే పనిలో పడ్డారు. ఒక విధంగా ఎన్టీఆర్ తొలిసారిగా దక్షిణాదిన సాగుతున్న వివక్ష మీద హక్కుల మీద పోరాడిన మొనగాడిగా చరిత్రలో ఉన్నారు.అదే ఎన్టీఆర్ పెట్టిన టీడీపీలో ఈ రోజు ఈ విధమైన స్ఫూర్తి ఉందా అన్నది చర్చ. కేంద్రం ఏది చెబితే దానికి సరే అన్న తీరుగా ప్రస్తుతం తెలుగుదేశం వ్యవహారం ఉందని విమర్శలు వస్తున్నాయి. ఈ రోజున డీలిమిటేషన్ వ్యవహారం అయితే చాలా తీవ్రంగా ఉంది. నిజానికి ఇది సీరియస్ వ్యవహారం కూడా.భావితరాలు సైతం ఈ రోజున రాజకీయ పార్టీలు కానీ పాలకులు కానీ తీసుకున్న నిర్ణయం మీదనే ఆధారపడి ఉన్నాయి. ఎంపీ సీట్లు తగ్గినా నిధులలో వాటా తగ్గినా దక్షిణాదికి రాజకీయ పలుకుబడి తగ్గినా రేపటి జనరేషన్ ఎలా ముందుకు సాగుతారు అన్నది కీలకమైన ప్రశ్నలు. అందువల్ల కేంద్రంలోని పార్టీలను నిలదీయాల్సిన సందర్భం ఇదని అంటున్నారు.

దీని మీద విశాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో సినీ నటుడు నిర్మాత దర్శకుడు రాజకీయాల మీద ఎప్పటికపుడు స్పందించే ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ ఎన్టీఆర్ కేంద్రం మిథ్య అన్నారు అని గుర్తు చేశారు. కేంద్రం తీరు చూస్తే దక్షిణాదికి వివక్ష కొనసాగేలా ఉందని ఆయన అన్నారు. దక్షిణాదికి ఎంపీ సీట్లలో అన్యాయం జరుగుతోందని అన్నారు. ఉత్తరాది వాళ్ళే మొత్తం ఎంపీ సీట్లను పట్టుకుని పోతున్నారని అన్నారు.

ఆనాడు కేంద్రం మిథ్య అని ఎన్ టీఆర్ అన్న మాటలే వాస్తవం అని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాలను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నం అయింది అన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలని నారాయణమూర్తి కోరారు. దీనిని బట్టి చూస్తే అన్న గారి స్ఫూర్తి ని అంతా అంది పుచ్చుకోవాలని ఆయన కోరుతున్నారు. మరి ఎన్టీఆర్ స్ఫూర్తిని ఏపీలోని పార్టీలు తీసుకుంటున్నాయా అన్నదే చర్చ. అవసరం అయినపుడైనా కేంద్రాన్ని నిలదీసి రాష్ట్రాల హక్కులను కాపాడుకుంటూ అన్యాయాల మీద గళం విప్పే నాయకత్వం కావాలని జనాలు కోరుతున్నారు. దక్షిణాది అన్యాయం అని అంటున్నారు. దాని కంటే ముందు ఏపీ అన్యాయం అయింది అని కూడా గుర్తు చేస్తున్నారు.ప్రత్యేక హోదా లేదు, రెవిన్యూ లోటు పూడ్చలేదు, 9, 10 షెడ్యూల్‌లో ఉన్న ఆస్తుల పంపిణీ జరగలేదు, రాజధాని నిర్మించి ఇవ్వలేదు, పోలవరం ప్రాజెక్ట్ ని అనుకున్న డిజైన్ ప్రకారం పూర్తి చేయలేకపోతున్నారు. ఇలా అనేక రకాలైన అన్యాయాల మీద మాట్లాడాల్సిన ఏపీ నేతలు రాజకీయ పార్టీలు కిమ్మన్నాస్తి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని అంటున్నారు. ఈ సమయంలో కనుక ఎన్టీఆర్ జీవించి ఉంటే వివక్ష మీద అన్యాయాల మీద గట్టిగా తిరగడేవారు అన్నదే అందరి మాటగా ఉంది.

## స్వీట్స్ వెనుక దాగున్న చేదు నిజం.. హైదరాబాద్‌లో ఇంత ఘోరంగా తయారు చేస్తున్నారా..? తింటే ఇక అంతే..

**హైదరాబాద్ పెన్ పవర్:**పండుగలు, పబ్బాలు, పార్టీలు, ఫంక్షన్ లు.. ఇలా ఏ అకేషన్ కైనా వెంటనే గుర్తొచ్చేది స్వీట్ హౌజ్. "ఫంక్షన్ కు ఉత్త చేతులతో ఏం వెళ్దాం.. ఓ స్వీట్ బాక్స్ తీసుకెళ్దాం.. చుట్టాలొస్తున్నారు.. స్వీట్స్ పట్రా.. అమ్మాయి టెన్త్ పాసైంది.. స్వీట్ తినిపిద్దాం.. పెళ్లి కుదిరిందిగా.. కంగ్రాచులేషన్స్.. ఈ స్వీట్ తిను.." ఇలా ప్రతి మూమెంట్ ను స్వీట్ తో సెలబ్రేట్ చేసుకోవడం ఇండియన్ కల్చర్ లో భాగం అయిపోయింది. కానీ మనం తినే స్వీట్ వెనుక చాలా నిజాలు దాగున్నాయని గుర్తు చేస్తున్నారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. హైదరాబాద్ లో పలు ఏరియాల్లో స్వీట్ హౌజ్ లలో చేసిన తనిఖీలలో విస్తు పోయే నిజాలు వెలుగు చూశాయి. ఇన్నాళు_గా ఇలాంటి స్వీట్సా మనం తింటున్నది అని నోరెళ్లబెట్టాల్సిందే.

ఉగాది సందర్భంగా ఆదివారం (మార్చి 30) హైదరాబాద్ లోని మల్లాపూర్ అమన్ మిఠాయి వాలా లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు నిర్వహించారు. స్వీట్ షాప్ లైసెన్స్ అక్రమంగా తీసుకున్నట్లు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా.. దుర్గంధం వెదజల్లుతూ ఉన్నట్లు గుర్తించారు.

## శ్రీమంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు తింటారు: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీమంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని హుజూర్?నగర్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉగాది సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హుజూర్ నగర్?లో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. రేషన్?పై సన్నబియ్యం స్కీంతో చరిత్ర సృష్టించామని.. 2 కోట్ల మంది ప్రజలకు ఇకపై సన్న బియ్యం అందుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తోందని.. కానీ ఉచితంగా ఇచ్చిన బియ్యాన్ని ప్రజలు పది రూపాయలకే అమ్ముకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇలా రేషన్ బియ్యాన్ని పది రూపాయలకే కొనుక్కుంటున్న మిల్లర్లు వాటిని రీసైక్లింగ్ చేసి మళ్లీ 50 రూపాయలకు అమ్ముతున్నారని సీఎం వివరించారు. పేదల నుంచి రేషన్ బియ్యాన్ని కొంటున్న మిల్లర్లు కోట్ల రూపాయల దందా చేస్తున్నారని సీఎం తెలిపారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో రాష్ట్ర ప్రజలు సన్న బియ్యానికి మొగ్గుచూపుతున్నారని, అందుకే ప్రజల ఆకాంక్ష మేరకు రేషన్ కార్డులపై సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## భట్టి, నేను జోడెద్దుల్లా శ్రమిస్తున్నాం.. నిరంతరం ఇలాగే పని చేస్తాం

- మొదటి పేజి తరువాయి

ప్రపంచస్థాయిలో హైదరాబాద్‌కు గుర్తింపు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామ న్నారు. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అంటే కేవలం ప్రజలు నివసించే నగరమే కాదని.. పెట్టుబడుల నగరమని అన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి జరుగుతున్నప్పుడు కొన్ని అడ్డంకులు వస్తుంటాయి.. ఏ విధానానికి నూటికి నూరు శాతం ఆమోదం ఉండదు. దేవుళ్లను విశ్వసించే విషయంలోనే ఏకపక్ష ఆమోదం ఉండదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీమంతులు మాదిరే పేదలూ సన్నబియ్యం తినాలని ఆకాంక్షిస్తున్నారని.. అందుకే రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించామని తెలిపారు. 2025, మార్చి 30న రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. "గతేడాది 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి సాధించాం. తద్వారా దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా రికార్డ్ సృష్టించాం. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇంత భారీగా వరి ఉత్పత్తి జరగలేదు. సన్నం పండిస్తే రైతులకు బోనస్ కూడా ఇస్తున్నాం. రాష్ట్రంలో 60 నుంచి 65 శాతం మంది సన్న బియ్యం పండిస్తున్నారు" అని అన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**హైదరాబాద్ పెన్ పవర్:**రంజాన్ పండుగ ముస్లీం మతస్థులకు అతిపెద్ద పండుగ.నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని ఆయన గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

## ఉగాది సందర్భంగా ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రావులపల్లి..



**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాచలం, జగదీష్ కాలనీ, లంబాడి కాలనీ మధ్య గల ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉగాది సందర్భంగా జరుగుతున్న జాతరలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మండల నాయకులు అయినాల రామకృష్ణ, కొలిపాక శివ, ఆలయ కమిటీ సభ్యులు గోసుల వెంకట శ్రీనివాస్,గొల్ల గణేష్ భాసిపోయిన నాగరాజు,గొల్ల అశోక్, రామకృష్ణ,జాగు సాయిరాం, తదితరులు ఉన్నారు.

## విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భముగా

● శ్రీ అమ్మవారు భక్తులకు స్వర్ణ కవచ అలంకరణ ఆభరణములు తో దర్శనం



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం బురుజుపేట, విశాఖపట్నం. విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భముగా నేటి ఉదయం నుండి శ్రీ అమ్మవారు భక్తులకు స్వర్ణ కవచ అలంకరణ, ఆభరణములు తో దర్శనం ఇచ్చారు, తదుపరి నేటి ఉదయం పంచాంగ కర్త బ్రహ్మశ్రీ తెన్నేటి శ్రీనివాస శర్మగారిచే పంచాంగ పఠణము చేయించుట జరిగినది. ఈ యొక్క కార్య క్రమంలో దేవాలయ సహాయ కార్య నిర్వహణది కారి కే. తిరుమలేశ్వరరావు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సి.చ్. వి. రమణ,పర్యవేక్షణఅధికారి తిరుపతిరావు, ఇతర అధికారులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు అనంతరము దేవస్థానం వారు పంచాంగములు, ఉగాది పచ్చడి, అమ్మవారి ప్రసాదం వి తరణ చేయడమైనది. అమ్మవారి దత్తత దేవాలయం అయిన శ్రీ సీతారామా చంద్ర స్వామి వారి దేవాలయం అంబికా బాగ్, నందు, శ్రీ స్వామి వారి పెండ్లి రాట వేయుట జరిగినది. ఈ యొక్క కార్యక్రమం లో దేవస్థానం అది కారులు, వేదపండితులు, అర్చకులుఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా అక్రమ భవన నిర్మాణం చేసిన శ్రీపతి శ్రీనివాస్ అరెస్ట్.



**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాచలం లో గత బుధవారం పోకల వారి వీధిలో శ్రీపతి నిలయ 6 అంతస్తుల భవనం కుప్పకూలి ఇద్దరు వ్యక్తులు చనిపోవడానికి కారకులయిన భవన యజమాని అరెస్ట్. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ భద్రాచలం సబ్ జైల్ కు పంపిన పోలీసులు.

## ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు

**ప్రజలందరికి ఉగాధి శుభాకాంక్షలు**

**నూతన సంత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలి**

**పంచాగ శ్రవణం కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత**

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాధిలో వేడుకలు అనకాపల్లి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి శ్రీ నూకాంబిక ఆలయంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాధివేడుకలలో హెూం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్థానిక జగన్నాధస్వామి ఆలయ పండితులు బంకుపల్లి సత్యనారాయణ పంచాగ్ర శ్రవణం గావించారు. అర్చకులకు సన్మానం చేసారు. కార్యక్రమంలో హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాధి శు భాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు కలుగజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ నూకాంబిక అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందదాయకమని, అమ్మవారి సన్నిధిలోనే ఉగాధి పండుగ కుటుంబ సమేతంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన జిల్లాయంత్రాగానికి మంత్రి అనిత అభినందనలు తెలియజేసారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్, ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ బృందం కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆదివారం తెలంగాణ ట్రైకార్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ తో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన బృందానికి దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా మరియు అర్చక స్వాములు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ భాస్కర్, ఏవో సున్నం రాంబాబు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న తులసీనాధం నాయుడు



**హైదరాబాద్ పెన్ పవర్:** తులసీనాధం నాయుడు తెలుగు భాషకు ప్రతిరూపం.ఇది ఆశ్చర్యార్ధకం గుర్తుకు సరిపోనిది.ఎందుకంటే, భాష కోసం, భాషాభివృద్ధి కోసం, ఎన్నో రకాల సేవలు చేసిన, చేస్తున్న తులసీనాధం నాయుడు ఉగాది పురస్కారాలకు ఎంపికై ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకోవడం ఆయన చేసిన భాషా సేవలకు కొలమానం..

దేశభాషలందు తెలుగు లెస్స అని పొగిడించుకున్న భాష ఏదైనఉందంటే, ఆ కీర్తి తెలుగు భాషకు, భాషాభిమానులకు, తెలుగు మాట్లాడుతున్న వారికి తెలుగు భాషకు సేవ చేస్తున్న వారందరికీ వర్తిస్తుంది.

56 అక్షరాల అక్షరమాలి క కలిగిన తెలుగుకు, రమారమి ఐదు వందల 60 కార్యక్రమాలు పైనే తులసి నాదం నాయుడు చేసి ఉంటారు.

వేమన పద్యాల పుస్తకాలు మొదలుకొని, పెద్ద బాలశిక్షలు మరియు తెలుగు భాష అభివృద్ధికి ఆయన సొంత ఖర్చులతో కళామందిరం నిర్మాణం వరకు, ఆయన చేసిన సేవ అనన్య సామాన్యమైనది. భాషాభివృద్ధికి ఇంతలా పాటుబడిన తులసీనాధం నాయుడుకు ఈ పురస్కారం నూటికి నూరు శాతం సరియైనది. తెలుగు తల్లికి సేవ చేస్తున్న తులసి నాదం నాయుడు మరిన్ని అవార్డులు వరించాలని ఈ సందర్భంగా ఆయన మిత్రులు ,అభిమానులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు.

## వైభవంగా ఉగాది సంబరాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** పలమనేరులో, విశ్వావసు ఉగాది సంబరాలు అత్యంత వైభవంగా, గంగమ్మ గుడి వీధిలోని, ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు నిర్వహించడం జరిగింది.

విశ్వహిందూ పరిషత్, వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో, శ్రీ నటరాజ స్కూల్ ఆఫ్ డాన్స్ వారి సహకారంతో, సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. అలాగే, శృతిలయ నృత్య కళాశాల వారిచే అన్నమయ్య సంకీర్తన విభావరి అత్యంత శోభాయమనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పలమనేటౌన్ అధ్యక్షుడు రాజమడుగు సత్య ప్రకాష్.వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు రమ్య హరీష్ సెక్రటరీ విజయ ప్రసాద్ ట్రెజరర్ లక్ష్మీ నాగరాజు మరియు వీక్షకులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు .

# డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందించిన కోట శివశంకర్.




**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో మార్చి 31 కల్లా కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని ఆ విధంగా కాకతీయ యూనివర్సిటీకి కాలేజ్ ఎట్ కమిషనర్ కి ఉత్తర ప్రత్యుత్తరాలు రాయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్ పా కొప్పుల వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందించిన కోట శివశంకర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలలో చదివే నిరుపేద ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు ప్రతినెల ప్రభుత్వం మెస్ చార్జీల కింద పెంచిన మెస్ చార్జీల క్రింద ఇంటర్మీడియట్ విద్యార్థులకు డిగ్రీ విద్యార్థుల కు 2100 నుంచి 2500 వరకు నేరుగా ప్రభుత్వం విద్యార్థుల హాస్టల్లు నడిపే చీఫ్ వార్డెన్ అకౌంట్లోకి వేస్తారని మనం మన సంస్థ ద్వారా కాకతీయ యూనివర్సిటీ నుంచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి కాలేజ్ ఎట్ కమిషనరేట్ నుంచి అనుమతులు తీసుకుంటే సింగరేణి మాజీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీనియర్ ఆఫీసర్ ప్రస్తుత షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్ సార్ నేరుగా పిఎంయులో కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేస్తారని అప్పుడు నేరుగా కాలేజీ అటాచ్డ్ హాస్టల్ ఉన్న అన్ని కళాశాలలకు నేరుగా హాస్టల్లో ఉండే విద్యార్థులందరి కి భోజన చార్జీల క్రింద సుమారు ఇంటర్మీడియట్ కి పది నెలల భోజనం చార్జీలు మరియు డిగ్రీ విద్యార్థులకు 12 నెలల భోజన చార్జీలు ఈ 31 కల్లా మంజూరు అవుతాయని మనం ఈ 31 కల్లా అనుమతులు తీసుకువస్తే ప్రతి సంవత్సరం నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్తో సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్లో భోజన చార్జీలతో ఉచిత విద్యను అందిపుచ్చుకోవచ్చని సుమారు సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఒక్క మహిళా విద్యార్థి చదవాలంటే సుమారు సంవత్సరానికి నిరుపేద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 50వేల రూపాయల ఖర్చు వస్తుందని దీనిని అరికట్టాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పని చేసిన గత సిఎండి శ్రీధర్ సార్ ఎంతో ప్రయత్నం చేసిన కిందిస్థాయి అధికారులు ప్రిన్సిపాల్ అప్పటి ప్రిన్సిపాల్ అప్పటి వార్డెన్ కమిటీలను తొక్కి పెట్టారని పర్మిషన్లు తీసుకురాకుండా సుమారు 15 సంవత్సరాలు కాలన్ని సమయాన్ని వృధా చేశారని సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల ఆశాజ్యోతి బలరాం సార్ నేరుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తో మాట్లాడటం జరిగిందని అదేవిధంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగిత రాణా మేడమ్ కి అదేవిధంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గత సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యంగ్ అండ్ డైనమిక్ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ ఇన్ శ్రీధర్ కి మరియు సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ కాలేజ్ ఎట్ కమిషనర్ దేవసేన మేడంకి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రం కి నేరుగా మా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం లెటర్ ప్యాడ్ మీద సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాలలో జూనియర్ కళాశాలలో కాలేజ్ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలని మార్చి 30 కల్లా అనుమతులు ఇచ్చేలా కమిటీలు సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు పంపించాలని మేము వినతి పత్రాలు అందజేశారు. ముఖ్యంగా సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులుగా డైరెక్టర్ పా హోదాలో సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీని కరస్పాండెంట్ని ప్రిన్సిపాల్ లను ఈ మార్చి 31 కల్లా కళాశాలకు అనుమతులు తెచ్చే విధంగా మీరు ప్రయత్నాలు చేయాలని వారిని కమిటీలను అధికారులను కిందిస్థాయి జీఎంలను సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీని కరస్పాండెంట్ ని యూనివర్సిటీకి పదేపదే వెళ్లాలని ఆ విధంగా మీరు ఆదేశాలు జారీ చేయాలని శనివారం రాత్రి సుమారు 6:30 కి కోట శివశంకర్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లుకు కలిసి వినతి పత్రం అందజేశారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్, మంత్రివర్యులు ఉత్తమ్.



**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల నాయకులు,ఈరోజు హుజురాబాద్ లో జరిగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సభకు,వలిగొండ మండలం నుండి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య కుంభం వెంకట పాపిరెడ్డి బద్దం సంజీవరెడ్డి రేఖల ప్రభాకర్ బత్తిని సహదేవు జక్క జంగారెడ్డి కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ ఈతాప రాములు చెరుకు శివయ్య గౌడ్ కొండూరు సాయి సిలువూరు సత్తిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎవరి పంచాంగం వారిదే !





**హైదరాబాద్ పెన్ పవర్::** రాజకీయ పార్టీలు ఉగాది పండుగను ఘనంగా నిర్వహిస్తాయి. తెలుగు సంవత్సరాదిని గొప్పగా ప్రారంభించాలని అనుకుంటాయి. అందుకే అనుకూలంగా పంచాంగం చెప్పే వారిని మాత్రమే ఆహ్వానిస్తాయి. తమను ఏ పార్టీ ఆహ్వానిస్తే ఆ పార్టీకి తగ్గట్లుగా పంచాంగాన్ని అనుకూలంగా చెప్పడాన్ని ఆయన పండితులు కూడా ముందుగానే ప్రాక్టీస్ చేసి వస్తారు. ఈ ఏడాది కూడా అదే కనిపించింది.

### చంద్రబాబుకు తిరుగులేదని మాడుగుల పంచాంగం

ఏపీలో చంద్రబాబు ఆరోసారి సీఎం అవుతారని మాడుగుల నాగఫణి శర్మ చెప్పుకొచ్చారు . చంద్రబాబుకు విజన్ ఉందని అందుకే అమరావతిని అభివృద్ధి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అదో విశ్వనగరం అవుతుందన్నారు. నిజానికి పంచాంగం ఏడాదికే ఉంటుంది. మాడుగల మాత్రం జ్యోతిష్యం చెప్పేశారు. ఆయన చెప్పిన మంచి మాటలకు టీడీపీ ఫ్యాన్స్ ఖుషీ అయిపోయారు.

### రేవంత్ ప్రజారంజక పాలన అందిస్తారన్న సంతోష్ కుమార్ శాస్త్రి

ఇక తెలంగాణలో సీఎం రేవంత్ పాల్గొన్న పంచాంగంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పాలకులు పోటీపడి పాలన సాగిస్తారని చెప్పారు. ఈ ఏడాది ప్రజలు మెచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తారని అన్నారు. ప్రజలకు నచ్చే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన ఉంటుందని పండితులు సంతోష్ కుమార్ శాస్త్రీ పంచాంగం చెప్పారు. ఆర్థిక భారం ఎక్కువగానే ఉంటుందని.. ప్రజలకు డబ్బు బాగానే సిద్ధిస్తుందన్నారు. రాష్ట్రానికి ఆదాయం రావడంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయని.. పొరుగు రాష్ట్రాలతో నీటి విషయంలో సమస్యలు వస్తాయనన్నారు. ప్రకృతి విపత్తులు వచ్చే చాన్స్ ఉందన్నారు.

### రేవంత్ కు పదవీ గండం ఉందన్న బీఆర్ఎస్ పంచాంగం

రేవంత్ కు పదవీ గండం ఉందని బీఆర్ఎస్ కార్యాలయంలో పంచాయంగం చెప్పిన రాజేశ్వర్ సిద్దాంతి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ పై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సిద్ధాంతి సలహా ఇచ్చారు. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని పంచాంగంలో ఉందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి కాబట్టి పదవీగండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు.

### ప్రజలు ఎన్నికల్లో తప్పు చేశారని వైసీపీ పంచాంగం

ఉగాది రోజు సెట్టింగులు వేసుకునే జగన్ ఈ సారి పదవి లేకపోవడంతో ఉగాది వేడుకల్లో పాల్గొనలేదు. అంబటి రాంబాబు నేతృత్వంలో పంచాంగం చెప్పించారు. పంచాంగ కర్త నారాయణమూర్తి జగన్ ను..కృష్ణదేవరాయులు మాదిరి చరిత్రలో నిలిచిపోతారని కీర్తించారు. ఆయనకు భయం ఉండదన్నారు. విచిత్రం ఏమిటంటే ప్రజలు జగన్ ను ఓడించి తప్పు చేశారని చింతిస్తున్నారట. ఊరందరికి ఒక దారి అయితే.. వైసీపీ మరో దారి అన్నట్లుగా ఉంటుంది.

## ఈ ఏడాదే కేసీఆర్ సీఎం - పంచాంగ శ్రవణంలో భవిష్య వాణి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ భవన్‌లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులు పంచాంగ శ్రవణం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్, బొల్లం మల్లయ్య యాదవ్, పార్టీ నేతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వేద పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ ఏడాది ప్రజాపాలన దృష్టి తక్కువగా పెట్టే స్థితి ఉందని ప్రముఖ పండితులు పంచాంగ శ్రవణం చెప్పారు. ఇంకా కొన్ని ఇబ్బందులు కూడా వస్తాయని అన్నారు. ప్రజాపాలనలో లోపం, గవర్నమెంట్ నడపడానికి కూడా ఇబ్బందులు ఏర్పడుతాయని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సహకారం రాష్ట్రం తీసుకోవడం సంపూర్ణంగా ఉండదన్నారు. అధికార దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్నారు. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే ఎంపీ స్థాయి వరకు వచ్చే ఏ ఎన్నికలైన బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉందని, కానీ రాజు ఎన్నికలు పెట్టడానికి ఇబ్బంది పడే స్థితి ఉందని, కోర్దులు మొట్టికాయలు వేస్తేనే ఎన్నికలు జరిగే స్థితి ఉంటుందని, ఎన్నికలు ఎక్కువగా వాయిదా పడే ఛాన్స్ ఉందని అన్నారు.
మాజీ సీఎం కేసీఆర్ జాతకంలో ఉచ్ఛస్థితి ఉందని అయ్యగారు చెప్పారు. ఈ ఏడాది సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, తెలంగాణ ప్రజలు ఏ విధమైన ప్రజాపాలన కోరుకుంటున్నారో.. తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రిగా పట్టం కట్టడానికి అవకాశం ఉన్న సంవత్సరం ఇదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ రాశీ ఫలాల్లో రాహువు అష్టమంలో ఉన్నప్పటికి అమ్మవారు, నరసింహ స్వామి అనుగ్రహం ఉందన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే..

- సేవకు మారుపేరు ఆర్యవైశ్యులు..
- ఆర్యవైశ్య సంఘం ఉగాది వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే..




**హైదరాబాద్ పెన్ పవర్::**అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అన్నారు. సేవా కార్యక్రమాల్లో ఆర్య వైశ్యులు ముందుంటారని సేవకు మారుపేరు ఆర్య వైశ్యులని అని అన్నారు.
ఆదివారం నగరంలోని కిసాన్ గంజ్ లో ఆర్య వైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి న ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఆర్యవైశ్య పట్టణ సంఘ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు పంచాంగ శ్రవణం పఠించారు. సంఘ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యేను శాలువాతోఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా ఉండాలి. మేము ఉన్నామంటూ ధైర్యం కల్పించాలని కోరారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలని ఐక్యతతోనే ఏదైనా సాధ్యమని సూచించారు.
అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని అర్బన్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు కొండవీరశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కసబ్ సంపత్ కుమార్ గుప్తా, కోశా ధికారి కాపర్తి వెంకటేష్ గుప్తా, అనుబంధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు ఆర్య వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ - మంత్రి బర్గర్ విస్తరణ కోసమేనా?



**హైదరాబాద్ పెన్ పవర్::**ఉగాది వేళ ఒక కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. మంత్రివర్గ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలో ఈ విధంగా రేవంత్ రెడ్డి గవర్నర్‌తో సమావేశం కావడంతో ఈ అంశానికి రాజకీయంగా విపరీతంగా ప్రాధాన్యత దక్కుతోంది.
ఈ క్రమంలో మంత్రివర్గ విస్తరణ ఎపుడు అన్నది కూడా అంతా చర్చిస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే ఏప్రిల్ 3న మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అంటున్నారుఆ రోజున మంచి ముహూర్తం ఉందని చెబుతున్నారు.
ఇక మంత్రివర్గంలోకి ఎవరికి తీసుకోవాలన్నది హైకమాండ్ వద్దనే లిస్ట్ ఫైనలైజ్ అయింది అని అంటున్నారు. తగిన సమయంలో వారికి ఫోన్లు వస్తాయని మంత్రులుగా వారు ప్రమాణం చేయడమే తరువాయి అని అంటున్నారు. అయితే మీడియాలో వచ్చిన పేర్లు కాకుండా అనూహ్యంగా కొంతమందికి మంత్రి చాన్స్ ఉండొచ్చు అని కూడా అంటున్నారు.

## రాష్ట్రంపై అల్లా దువా ఉండాలి

హైదరాబాద్ పెన్ పవర్: రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లి పాది సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.

ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని సిఎం ఆకాంక్షించారు.

## గ్రూప్ 1 లో మహిళలే మహారాణులు - టాప్ టెన్‌లో ఆరుగురు వారే

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్–1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. గత సంవత్సరం అక్టోబర్‌లో గ్రూప్–1 పరీక్షలను నిర్వహించిన టీజీపీఎస్సీ, ఈ సంవత్సరం మార్చి 10న తాత్కాలిక మార్కులను వెల్లడించింది. ఇప్పుడు తాజాగా జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసి, అందరికీ అందుబాటులోకి తెచ్చింది.

టాప్ టెన్‌లో ఆరుగురు మహిళలు ఉండగా, నలుగురు పురుష అభ్యర్థులు ఉన్నారు. 900 మార్కులకుగాను 550 మార్కులతో జనరల్ కేటగిరీకి చెందిన మహిళా అభ్యర్థి టాపర్‌గా నిలిచారు. టాప్ 10లో బీసీలు ముగ్గురు మాత్రమే ఉండగా, మిగిలినవారంతా ఓసీ అభ్యర్థులే కావడం విశేషం. కాగా, రీకౌంటింగ్ పెట్టుకున్న వారికి ఒక్క మార్కు కూడా పెరగని కూడా పెరగలేదు.

గ్రూఫ్–1లో గుంటుపల్లి వాసికి 70 ర్యాంకు

చిట్యాల, : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ –1 ఫలితాల్లో జయ శంకర్ జిల్లా చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన వెల్దె, గోపి కృష్ణ ,రాష్ట్ర స్థాయి లో 70 వ ర్యాంక్ సాధించాడు. గుంటూరు పల్లి కి చెందిన వెల్దె నాగేశ్వరరావు, విజయలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు గోపికృష్ణ మారుమూల గ్రామం నుండి గ్రూప్- 1 లో ర్యాంకు తీసుకు రావడంపట్ల పలువురు అభినందిస్తున్నారు.

ఆయనకు ర్యాంకు రావడం గర్వకారణం అని గ్రామ మాజీ సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు , గ్రామ ప్రజలు, హర్షం వ్యక్తం చేస్తు గోపి కృష్ణకు అభినందనలు తెలిపారు. కాగా ఆరు నెలల క్రితం గోపికృష్ణ తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు.

పెద్దపల్లి వాసికిగ్రూఫ్–1లో 76వ ర్యాంకు

పెద్దపల్లి రూరల్, : గ్రూప్ – 1 లో పెద్దపల్లి పట్టణం 3వ వార్డు హనుమాన్ నగర్ కు చెందిన పొందుగుల విజయలక్ష్మి భాస్కర్ రెడ్డి కుమారుడు సుభాషిత్ రెడ్డి కి రాష్ట్ర స్థాయిలో 76 వ ర్యాంకు (491.5 మార్కులు) వచ్చింది. టీజీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్ ఫలితాలను వెల్లడించిన సంగతి విదితమే. వరంగల్ ఎన్ఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసిన సుభాషిత్ రెడ్డి ప్రస్తుతం బెంగుళూరులో ఇన్‌కం టాక్స్ ఇన్‌స్పెక్టర్ గా పని చేస్తున్నాడు. గ్రూప్ 1లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన రైతు బిడ్డను సుభాషిత్ రెడ్డికి పలువురు అభినందించారు. సివిల్స్ సాధనే ధ్యేయం : సుభాషిత్ రెడిసివిల్స్ సాధించాలన్నదే నా ధ్యేయం. ఇప్పటికీ రెండు సార్లు సివిల్స్ రాశా. రెండోసారి ఒకే మార్కు తేడాతో మిస్ అయ్యా. ఎప్పటికైనా సివిల్ సాధించి తీరుతా. అమ్మా నాన్నల ఆశయాన్ని నెరవేరుస్తా. 3వ సారి సివిల్ పరీక్ష రాసేందుకు సన్నద్ధమవుతున్నా. ఈ సారి ఖచ్చితంగా సివిల్ కు ఎంపికవుతానని ఆత్మ విశ్వాసం ఉంది. గ్రూప్ 1 లో 76వ ర్యాంకు రావడం సంతోషమే. కానీ సివిల్ ఫలితాల్లో ఎంపిక కావడం నా ప్రధాన ధ్యేయం.

# ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



హైదరాబాద్ పెన్ పవర్: అణగారిన,బడుగు,బలహీన వర్గాల దళిత,గిరిజన,బి.సి మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.అందులో భాగంగానే రాష్ట్రంలోని 85 శాతానికి పై చిలుకు నిరుపేదలందరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

యావత్ భారత దేశంలో నే ఈ తరహా ప్రయోగం చేపట్టడం తెలంగాణా రాష్ట్రంలోనే మొట్ట మొదటని ఆయన తేల్చిచెప్పారు. ఉగాది పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ లో ప్రారంభించారు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభాపతి ప్రసాద్ రావు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ లతో పాటుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,పౌర సరఫరాలశాఖా కార్యదర్శి డి.ఎస్.చౌహన్ పలువురు శాసనసభ్యులు,లోకసభ సభ్యులు,శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్బంగా జరిగిన బహిరంగ సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 10,665 కోట్లు ఖర్చు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసినా సంకల్పం నెరవేరలేదన్నారు.. పైగా దొడ్డు బియ్యం దారి తప్పి కోళ్ల ఫారాలకు,బీర్ల కంపెనీ లకు చేరాయన్నారు.బి.ఆర్.ఎస్ పాలకులు ఎటువంటి మార్పుకు ప్రయత్నం చేయలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పరిస్థితిని లోతుగా అధ్యయనం చేసిన మీదట దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

తెల్ల రేషన్ కార్డుల మంజూరీ విషయంలో కుడా బి.ఆర్.ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యహరించారని ఆయన విమర్శించారు.కేవలం ఉప ఎన్నికల సమయంలో మాత్రమే బి.ఆర్.ఎస్ పాలకులకు తెల్ల రేషన్ కార్డులు గుర్తుకు వచ్చేవన్నారు. దీనిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుల మంజూరికి నిర్ణయం తీసుకుందన్నారు తద్వారా 30 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు.ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 2.85 కోట్ల మంది లబ్ధిదారులు ఉండగా ప్రస్తుతం వచ్చిన దరఖాస్తుల ప్రకారం ఆ సంఖ్య 3.10 కోట్లకు చేరనుందన్నారు.

ఉచితంగా సన్నబియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన ఘట్టంతో రాష్ట్ర వ్యాప్తంగా 85 శాతం అంటే 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందన్నారు. అటువంటి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఇక్కడి నుండి ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆయన అభివర్ణించారు

హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలని అందుకు ఇక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు చిందించిన స్వేదం,వారి త్యాగాల ఫలితమే నన్నారు.అందుకే లోకసభ ఎన్నికలలో ఒకే ఒక నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజారిటీ దాటించి దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించిన చరిత్ర వెనుక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# శ్రీమంతులు తినే సన్న బియ్యం ఇక పేదలకూ- రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్: శ్రీమంతులు తినే బియ్యం ఇక పేదలు కూడా తింటారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హుజుర్ నగర్ లో సన్న బియ్యం పథకాన్ని సీఎం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.'దొడ్డు బియ్యం పంపిణీలో ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టే పథకం ఇది. ఈ ప్రాంతం పోరాటానికి మారు పేరు. ఉగాది రోజున సన్నబియ్యం పథకం ప్రారంభించడం సంతోషంగా ఉంది. నల్లగొండ గడ్డపై నుంచి ఎంతో మంది ఎంపీలు గెలిచారు. ఈ ప్రాంతానికి మంచి చరిత్ర ఉంది. నల్లగొండ గడ్డ వీరుల గడ్డ.. పోరాటాలకు మారు పేరు. భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధపోరాటం జరిగింది. మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ ప్రాణాలకు తెగించి పోరాడారు' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

'25 లక్షల ఎకరాల భూమిని ఇందిరాగాంధీ పేదలకు పంచారు. పేదలకు తెల్ల బియ్యం తినాలనే రూపాయి 90 పైసలకే కేజీ బియ్యం ఇచ్చాం. పీడీఎస్ ను 70 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ అమలు చేసింది. రెండు రూపాయలకు కిలో బియ్యం అన్న ఎన్టీఆర్ అమలు చేశారు. కాంగ్రెస్ ప్రారంభించిన పథకాన్ని ఎన్టీఆర్ కొనసాగించారు.

దొడ్డు బియ్యం పేరిట ఏటా రూ.10వేల కోట్ల దోపిడి జరుగుతుంది. దొడ్డు బియ్యాన్ని ఇస్తే చాలా మంది అమ్మేస్తున్నారు. దేశంలో పేదల ఆకలి తీర్చిన తల్లి సోనియమ్మ. అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తాం' అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

గత ప్రభుత్వం నాయకులు సన్నం బియ్యం పంపిణీ గురించి కనీసం ఆలోచన చేశారా..? దొడ్డు బియ్యం ప్రజలు తింటలేరు. మిల్లర్ల మాఫియాలోకి వెళ్తుంది. గత నాయకులు వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని భయపెట్టారు. పేదలకు ఆహార భద్రత కోసమే ఈ స్కీం ను అమలులోకి తీసుకొస్తున్నాం. పేదల కోసమే ఆహార భద్రత చట్టాన్ని సోనియమ్మ తీసుకొచ్చారు. ఈ సన్న బియ్య పథకం చరిత్రలో నిలిచిపోతుంది. ఇది తెలంగాణ ప్రజల అదృష్టం. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ స్కీం కొనసాగించాల్సిందే' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

దొడ్డు బియ్యాన్ని ప్రజలు కేజీకి రూ.10 చొప్పున అమ్ముకుంటున్నారు. మిల్లర్లు వాటిని కొని రీసైక్లింగ్ చేసి మళ్లీ రూ.50లకు అమ్ముకుంటున్నారు. పేద ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని కొని మిల్లర్లు రూ.కోట్లలో దందా చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితి కాస్త మెరుగుపడడంతో రాష్ట్ర ప్రజలు సన్న బియ్యానికి మొగ్గు చూపుతున్నారు. అందుకే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కోసం రేషన్ కార్డులపై సన్నబియ్యం పథకం అమలు చేయబోతున్నాం' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# దక్షిణ ముస్లింలకు వాసుపల్లి రూ. 28 వేలు రంజాన్ తోఫా

- చిన్నతనం నుండే వారితో విడదీయరాని బంధం
- వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు కూటమి ప్రభుత్వ మద్దతు ఉపసంహరించుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్::** దక్షిణ ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.28 వేలు రంజాన్ తోఫా అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో ఆదివారం ఉదయం 39 వ వార్డుకు చెందిన సలీం ఇబ్రహీం తో పాటు 14 ముస్లిం కుటుంబాలకు సొంత నిధులతో చేయూతనందించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో దర్గా నిర్మాణంలో తాను కూడా కూలీలా పని చేశానన్నారు. దక్షిణ నియోజకవర్గం పుట్టి పెరిగిన ఊరు కావడంతో ఇక్కడి అత్యధికంగా ఉన్న ముస్లిం సోదరులతో తనది విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అంటే తమ సామాజిక వర్గం మత్స్యకారులతోపాటు ముస్లిం సోదరులు ఎంతో సహకరించారన్నారు. వారికోసం ప్రజా దర్బార్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి , ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన పథకాలు కానీ, సమస్యలు కానీ పరిష్కరించామన్నారు. షాదీఖానా కళ్యాణ మండపం నిర్మాణం, దర్గా అభివృద్ధిలో ఎమ్మెల్యేగా వారికి సేవలందించగలిగానన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి రంజాన్ రోజున విరమించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని వెల్లడించారు. ఎంతోమంది పేద ముస్లింలు కలిగిన తమ నియోజకవర్గం లో వారికి ఎప్పుడూ అండగా ఉంటానని వాసుపల్లి గణేష్కుమార్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కు కూటమి ప్రభుత్వం మద్దతు ఉపసంహరించాలని ముస్లిం సోదరులంతా రంజాన్ లో ప్రభుత్వం చేపట్టిన ఇఫ్తార్ విందును తిరస్కరించారన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా జిల్లా సెక్రెటరీ గురజారపు రవి,సౌత్ వార్డు అధ్యక్షులు 27 వ వార్డ్ నీలపు సర్వేశ్వర్ రెడ్డి, 29 వ వార్డ్ పీతల వాసు, 33వ వార్డ్ ముత్తాబత్తుల రమేష్,35 వ వార్డ్ ఆలూపన కనకా రెడ్డి,39వ వార్డ్ ముజుబ్ ఖాన్, మాజీ డైరెక్టర్ కనకలేశ్వరరావు, సౌత్ అనుబంధ సంఘాల అధ్యక్షులు తాడి రవితేజ, బేవార మహేష్, వాసుపల్లి బంగారమ్మ,బొండడ వెంకట రావు,ఆకుల శ్యాము, సూర్య నాయుడు,సుధా,కృష్ణ కుమార్, నవీన్గంగాధర్, మౌలిష్, కరుణాకర్ రెడ్డి, వినోద్,అరుగుల రాజు , కోట ఆనంద ప్రసాద్,గుమ్మడి చేంద్రమౌళి, పట్నల ఆనందరావు, సూర్య,మల్ల బుజ్జి,గంగాధర్, రంగాల రవి కుమార్, కుమారి,దుర్గ ప్రసాద్, లోకేష్,38 వార్డ్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసుపల్లి కార్యాలయంలో ఉగాది సంబరాలు

- ప్రజలకు పంగనామాలు పెట్టిన కూటమి ప్రభుత్వం
- జగన్ 2.0 తోనే మళ్ళీ ప్రజాస్వామ్యం వస్తుంది
- మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన దక్షిణ వైసీపీ శ్రేణులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉగాది పండుగ పురస్కరించుకుని
మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ను దక్షిణ వైసీపీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆశీలమెట్ట మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి కార్యాలయంలో ఆయనను కలిసి ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణ ప్రజలకు, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, పార్టీ పెద్దలకు, నాయకులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. 2029లో వచ్చేది జగన్ 2.0 ప్రభుత్వమేనని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలు ఇచ్చిన పదవులను దుర్వినియోగం చేస్తే పాతాళానికి వెళ్ళిపోతారని గుర్తు చేశారు. సంక్షేమ పాలన అంటే జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవాలని, అభివృద్ధి అంటే జగనన్న ఆలోచన విధానమేనని అన్నారు. ప్రజలకు తోడుగా ఉంటూనే కార్యకర్తలకు అండగా ఉంటానని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సందేశం పార్టీలో నూతన ఉత్తేజాన్ని ఇచ్చిందన్నారు. దక్షిణ నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా
ప్రజల పక్షాన వైసిపి పోరాటం చేస్తుందన్నారు. విశ్వసనీయత కలిగిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వం తో మళ్లీ ప్రజాస్వామ్యం బలపడుతుందని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ముంగిట్లో సంక్షేమానందించి పండుగ వాతావరణాన్ని కల్పించే వారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజలకు పంగనామాలు పెట్టారని వాసుపల్లి విమర్శించారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం ప్రజల ఆశీస్సులతో మళ్ళీ అధికారంలోకి త్వరలో రానుందని స్పష్టం చేశారు.వైస్సార్సీపీ జిల్లా జిల్లా సెక్రెటరీ గురజారపు రవి,సౌత్ వార్డు అధ్యక్షులు 27 వ వార్డ్ నీలపు సర్వేశ్వర్ రెడ్డి, 29 వ వార్డ్ పీతల వాసు, 33వ వార్డ్ ముత్తాబత్తుల రమేష్,35 వ వార్డ్ ఆలూపన కనకా రెడ్డి,39వ వార్డ్ ముజుబ్ ఖాన్, మాజీ డైరెక్టర్ కనకలేశ్వరరావు, సౌత్ అనుబంధ సంఘాల అధ్యక్షులు తాడి రవితేజ, బేవార మహేష్, వాసుపల్లి బంగారమ్మ,బొండడ వెంకట రావు,ఆకుల శ్యాము, సూర్య నాయుడు,సుధా,కృష్ణ కుమార్, నవీన్గంగాధర్, మౌలిష్, కరుణాకర్ రెడ్డి, వినోద్,అరుగుల రాజు , కోట ఆనంద ప్రసాద్,గుమ్మడి చేంద్రమౌళి, పట్నల ఆనందరావు, సూర్య,మల్ల బుజ్జి,గంగాధర్, రంగాల రవి కుమార్, కుమారి,దుర్గ, సత్తిబాబు,ప్రసాద్, లోకేష్,38 వార్డ్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా శ్రీదేవి వసంత నవరాత్రోత్సవములు ప్రారంభం.





**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం ఉదయం 9.30గం౹ఎలకు మంగళ వాయిద్యముల తో దేవాలయం చుట్టూ "మామిడి తోరణాలు అనంతరం శ్రీ అమ్మవారి "వసంత నవరాత్రోత్సవములు" కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుచే ప్రారంభించబడినవి. ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యముల తో, వేద మంత్రాలతో దేవస్థాన అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన తదువరి వారి కుటుంబసభ్యులతో పాటు దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేసిన పిదవ దేవాలయం లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చే కలశస్థాపన పూజలు నిర్వహించబడినవి. ఆ తర్వాత గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన, ఋత్వికరణ, దీక్షా వస్త్రధారణ, అఖండదీపారాధన, మంటపారాధనలు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, హెూమములు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఋత్వికుల కు, అర్చకులకు దీక్షావస్త్రాలు అందచేసినారు. శాననసభ్యులు వెంట రాష్ట్ర మాజీ మార్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఎనెకె. సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, ఇతర నాయకులున్నారు.

తదుపరి మధ్యాహ్నం నుండి అమ్మవారికి లక్ష కుసుమాల (మల్లెపూల)తో "లక్షకుసుమార్చన" వైభవంగా నిర్వహించబడినది. ఉగాది పర్వదినం సందర్భంగా దేవస్థాన ఆవరణలో గల వేదికపై సాయంత్రం "పంచాంగశ్రవణం", రాత్రి 7.00 గం?లకు నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం" నిర్వహించబడినది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అవసర ఏర్పాట్లు చేయనైనది. పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జడ్జి శ్రీమతి సాయిశ్రీ శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)కి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జడ్జి శ్రీమతి కె. సాయిశ్రీ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించినారు. ముందుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి, అర్చకులు దేవస్థాన సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించిన అనంతరం పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందచేసినారు.